నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
06.03.2026

# ప్రధానోపాధ్యాయురాలుకి సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పాఠశాల చందుర్తి విద్యార్థులు క్విజ్ పోటీలలో మంచి పనితీరు సాధించి మండలంలో గెలుపొందినందున ఆ విద్యార్థులకు మంచి తర్ఫీదునివ్వడంలో శ్రద్ద చూపినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత ని చందుర్తి మండల గ్రూ౭వీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షులు సింగిరెడ్డి జలందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మహోన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని క్రమశిక్షణా విలువలు జ్ఞాన సముపార్జన కలిగిన ఉన్నతమైన ఆలోచనలు చదువు పట్ల జిజ్ఞాష కలిగినవారే మంచి విద్యార్థులుగా ఔతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకూరి ముఖేష్, గడప రఘుపతిరావు, రాకం రవికుమార్, ప్రసాద్, మమత, స్వప్న, శైలజ ఉన్నారు.



# వేములవాడ రాజరాజేశ్వర స్వామి భీమన్న దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైన శివకళ్యాణ మహోత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న భీమన్న ఆలయం లో శివకళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఈ దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ వేడుకలను ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. ఉదయం స్వస్తి పుణ్యాహవాచనం, అంకురార్పణ, దేవతా ఆహ్వానం, చండీ ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు అలాగే ఆదివారం సాయంత్రం రథోత్సవం ఘనంగా నిర్వహించాబడును, సోమవారం అవబృతం, ఏకాదశ ఆవరణాలతో శివకళ్యాణ మహోత్సవాలు ముగియనున్నాయి ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎల్. రమాదేవి యాగశాలను సందర్శించి అర్చకులు, వేద పండితులకు వర్ని సమర్పించారు.






# ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రోడ్డ మేస్త్రి నగర్ లోని ఆజి-అలీ- మసీద్ సమీపంలో సయ్యద్ సలీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా ఈరోజు స్థానిక లిమాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదని స్నేహం, ఐక్యత సోదర భావానికి చిహ్నం అని శాంతి సామరస్యానికి ప్రతిక సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు.అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు.ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన సయ్యద్ సలీం ను శ్రీశైలం గౌడ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, చాంద్ పాషా, పున్న రెడ్డి,ఆరిఫ్, షరీఫ్ తోసిపు, షాంషీర్, నబి ఇతర మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పురపాలక సంఘాలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఏ సి ఎల్ బి మధుమోహన్, ఆర్డీఓ వీణ, సబ్ కలెక్టర్లు, ఆర్‌డీవోలు, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈఓ, డి డబ్ల్యూ ఓ, ఐడీఓసీ నుండి అన్ని ఎంఎస్‌వోలు, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు ఎంసీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ, సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన పది ప్రధాన అంశాలలో “అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పర్యావరణ పరిశుభ్రత , ఫైల్ క్లియరెన్స్” కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ద్వారా ప్రత్యేకంగా చేపట్టాలని పేర్కొన్నారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా నిర్వహించనున్న నేపథ్యం లో మొదటి రోజు మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, లాంఛనంగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అలాగే మున్సిపల్ స్థాయిలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రముఖులు , ప్రజల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలు , రోజువారీ కార్యక్రమాలను వివరించడం, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులు , ప్రజలందరూ ఈ కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మార్చి 6 నుండి మార్చి 15, 2026 వరకు ఏకకాలంలో పరిశుభ్రత డ్రైవ్‌పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, మున్సిపల్ కమిషనర్లు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

శిక్షణా కార్యక్రమం

99 రోజుల కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానంపై అవగాహన కల్పించేందుకు: మార్చి 12, 2026న జిల్లాలో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులుసర్పంచ్‌లు,చైర్‌పర్సన్‌లు, వార్డుమెంబర్లు పాల్గొనాలని, ఈ శిక్షణలో ప్రభుత్వ పథకాలు , ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం అంతర్గత ఫిర్యాదుల కమిటీ మరియు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోణారావుపేట మండల తహసీల్దార్ మరియు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి. వరలక్ష్మి, చంద్రగిరి గ్రామ సర్పంచ్ శ్రీమతి ఎం. సంజన మహేష్, బ్యూటిషియన్ శ్రీమతి ఆర్. లీనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా చంద్రగిరి గ్రామ సర్పంచ్ శ్రీమతి ఎం. సంజన మహేష్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తి స్వరూపిణులని పేర్కొన్నారు. విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుని అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.కోణారావుపేట మండల తహసీల్దార్ మరియు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బి వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు.బ్యూటిషియన్ శ్రీమతి ఆర్. లీనా మాట్లాడుతూ విద్యార్థులు ఎవరి మీదనూ ఆధారపడకుండా స్వశక్తితో ఎదిగి సాధికారతను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. లావణ్య, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శోభారాణి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శకుంతల, స్టాఫ్ సెక్రటరీ జి. శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. ప్రసాద్, టి ఎస్ కె సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కృష్ణ ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ కె. వై. కరుణ, తిరుపతి, నర్సయ్య, ఫకీర్ బాబా, గణేష్, రాధా, నిర్మల, పద్మతో పాటు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు. దేవస్థానంలో పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం బదిలీపై బాసరలో పనిచేస్తున్న లక్ష్మణరావుకు సహాయక కార్యనిర్వాహణ అధికారి (ఏఈఓ)గా పదోన్నతి మంజూరు చేశారు.అలాగే దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఎడ్ల శివసాయి, ఓన్నారం భాస్కర్‌లకు పర్యవేక్షకులుగా పదోన్నతులు ఇచ్చారు ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎల్.రమాదేవి తమ చాంబర్లో పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాలలో పాల్గొన్న భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**


**నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట మండలం చించల్ పెట్ గ్రామ అధ్యకులు పాండు రంగా రెడ్డి వారి బంధువుల వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన చేవెళ్ళ అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ..

- చించల్ పెట్ ఉప సర్పంచ్ బ్యాగరి బాలరాజు వారి కూతురు వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు....

- షాబాద్ మండల సీనియర్ నాయకులు సంకేపల్లి గూడ రాజేందర్ వారి కుమారుల పుట్టు పంచె వస్త్రాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు...

- మొయినాబాద్ మండలం కేతి రెడ్డి పల్లి గ్రామంలో శ్రీ శ్రీ మైసమ్మ అమ్మ వారి దేవాలయ మొదటి వార్షిక మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, చేవెళ్ళ మున్సిపల్ చైర్ పర్సన్ సమేత వెంకట్ రెడ్డి , గణపురం ప్రసాద్, కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి , సామ సంజీవ రెడ్డి , నవాబ్ పెట్ సర్పంచ్ నరసింహ రెడ్డి, చించల్ పెట్ సర్పంచ్ అనంత రాములు , యాదయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ , శ్రీధర్ , కరణం రఘు , శంకర్ పల్లి మండలం సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి , నాగరాజు , పాండు ,



కాముని వెంకటయ్య , గోపులారం సురేందర్, షాబాద్ మండల సంకేపల్లి గూడ సర్పంచ్ చెన్నయ్య , సమీర్ , మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగిటి మహేందర్ ,సర్పంచ్ గొడుగు యాదయ్య ,వార్డ్,సభ్యులు ,గోటికే,శ్రీకాంత్ ,అనేమోని,మల్లేష్ ,యథం,శ్రీకాంత్ ,మంగలి,కుమార్ ,దారెడ్డికృష్ణారెడ్డి ,మొతుకపల్లి,కృష్ణారెడ్డి , దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మంగళారం,బల్వంతరెడ్డి, అంతమొల్ల శ్రీకాంత్ ,బజారు, శివ,ఈట్యాల,శ్రీను,వంశీరెడ్డి ,గొడుగు గోపాల్ ,జంగిటి శ్రీకాంత్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కొలన్ హన్మంత్ రెడ్డి కి ఆహ్వానం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ మరియు నల్లమల్లి ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈ నెల 18-03-2026, బుధవారం నాడు ప్రగతి నగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్ ఏసీ ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (వాసవి క్లబ్ జోనల్ చైర్పర్సన్ & ట్రస్ట్ ఫౌండర్ చైర్పర్సన్), దేవరశెట్టి స్రవంతి, రాధిక, అనంతలక్ష్మి (ప్రోగ్రాం కోఆర్డినేటర్స్), వాసవి క్లబ్ సమైక్యశక్తి ప్రగతి నగర్ అధ్యక్షులు ఉప్పల వినయ్, జనరల్ సెక్రటరీ పోలా వెంకట్, వాసవి క్లబ్ వనిత సమైక్యశక్తి అధ్యక్షురాలు పోలా సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంచార్జీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా డివిజన్‌లోని పార్టీ బలోపేతం, పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,బిక్షపతి ముదిరాజ్ , రాహుల్ , నీలేష్, అఖిల్, శ్రీకాంత్, బంటీ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద పాపం ఎవరిది

**- అనుకోని అగ్నిప్రమాదంతో రోడ్డున పడ్డ కుటుంబాలు**





**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

నిజాంపేట సర్కిల్లోని ప్రగతి నగర్ కమాన్ దగ్గర నిన్న జరిగిన అగ్నిప్రమాదానికి కారణం ఎవరని డబ్బులకు కమిషన్లకు కక్కుర్తి పడి ప్రమాణాలు పాటించకుండా కమర్షియల్ షాపులకు పర్మిషన్ ఇచ్చిన అధికారులదా లేదా అధికారం ఉంది కదా అంతా మేము చూసుకుంటామని చెప్పి డబ్బులు దండుకుంటున్న ప్రజా ప్రతినిధులదా ....ఇది సమాదానం లేని ప్రశ్న.గతంలోనే నిజాంపేటలోని పెట్రోల్ బంక్ పక్కన ఒక కమర్షియల్ షాపులో ఘోర అగ్ని ప్రమాదం జరిగిన దాని నుండి ఎలాంటి గుణపాఠం నేర్చుకొని ఇక్కడి అధికారులు ప్రభుత్వ స్థలాలలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించుకొని కమర్షియల్ షాపులు వెలుస్తున్నప్పటికీ వాటిని నియంత్రించవలసిన అధికారులు ప్రజాప్రతినిధులు కమిషన్లకు కక్కుర్తి పడుతూ నిద్రమత్తులో వేడుక చూస్తున్నారు... పాపం తమ జీవనోపాధి నిమిత్తం వేరే ఇతర ప్రాంతాల నుండి నిజాంపేట సర్కిల్ ప్రాంతంలోకి వచ్చి ఇతరులకు డబ్బులు చెల్లించి నేను ఆ పార్టీ వాడను నేను ఈ పార్టీ వాడిని అంటూ వస్తున్న వాడికి మామూళ్లు చెల్లిస్తూ పెట్టుకున్న షాపులు ఈరోజు అగ్నికి ఆహుతి కావడం ద్వారా దాదాపు 25 నుండి 30 ఫ్యామిలీలు వారి కుటుంబ సభ్యులు రోడ్డును పడ్డ పరిస్థితి అలాగే వారు ఎండనక వాననక పిల్లల చదువుల కోసం కష్టపడి పనిచేస్తే ఇప్పుడు ఆ ఆ పిల్లల సర్టిఫికెట్లు కూడా మంటల్లో కాలిపోవడం ద్వారా పిల్లల భవిష్యత్తు కూడా అగమ్య గోచరంగా ఉందని రోధిస్తున్న కుటుంబ సభ్యులు....దీనికంతటికి కారణం ఎప్పుడైనా విద్యుత్ తీగల కింద ప్రమాదం ఉందని తెలిసి కూడా కాసులకు కక్కుర్తి పడి పర్మిషన్లు ఇచ్చినటువంటి అధికారులు వెనకాల ఉండి కమిషన్ల దండుకుంటున్నా కొంతమంది ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించి ఆ కుటుంబ సభ్యులందరికీ సరియైన న్యాయం వెంటనే జరిగేటట్టు చేసి ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ తరపున బిక్షపతి యాదవ్ డిమాండ్ చేస్తున్నారు.

# అగ్ని ప్రమాదం బాధితులను ఆదుకోవాలి తెలంగాణ ప్రభుత్వం

**ఏ వి ఎస్ పి ఏవి స్పీచ్ జిల్లా అధ్యక్షుడు సోందె మల్లు దొర**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీలగిరి వార్త**

దుమ్ముగూడెం మండలం మహాదేవపురం గ్రామంలో ఏవి స్పీచ్ జిల్లా అధ్యక్షుడు సోందె మల్లు దొర అగ్ని ప్రమాదానికి గురైన ఇంటిని సందర్శించి బాధితులను పరామర్శిస్తూ మహాదేవపురం గ్రామంలో పూసం పొట్టయ్యకు చెందిన ఆదివాసి తాటాకిల్లు షార్ట్ సర్క్యూట్ వలన దగ్నమైంది అతి దగ్నంలో ఐదు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని తక్షణమే వారిని పాలకులు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు సర్వం కోల్పోయిన నిషహితులుగా ఉన్న బాధితులను దాతలు ఆదుకోవాలి ఇదే సమయంలో ఎన్నికలు ఉన్నట్లయితే వివిధ రాజకీయ పార్టీ నాయకులు కచ్చితంగా అక్కడ వాలే పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు ఆ సందర్భం లేదు కాబట్టి వాళ్ళని పట్టించుకునే లేదని వాపోయారు ఈ సమయంలో ఏజెన్సీ ప్రాంత మండలంలో ఫైర్ ఇంజన్ చాలా అవసరం ఎమ్మెల్యే గారు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల ఇల్లు లు అనుకోని ప్రమాదాల వల్ల అగ్నికి దగ్నమై బూడిద అయినా పట్టించుకోరా ఫైర్ స్టేషన్ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయరా ఆదివాసుల తరపున పిరాయిగూడెం లో జరిగిన అగ్ని ప్రమాదమైన అప్పటినుండి ఏవీఎస్పి నాయకుడిగా మీకు విన్నవించుకున్న మా మాటలు బేకారాతేనా ఆదివాసీలకు న్యాయం చేసే దిశగా మీరు ఎందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈ యొక్క బాధ్యతలు ఆదుకోవాలని కోరారు కార్యక్రమంలో నాయకులు కురసం బాబురావు రామ్మూర్తి కృష్ణ మడకం శేషు ముర్రం వీరస్వామి బాధితులు తదితరులు



# నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**- హన్మకొండ పరిధి లో శానిటేషన్, అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపు కోసం తనిఖీలు.**

**- నిర్దేశిత ప్రణాళిక ప్రకారం డ్రైన్ ల క్లీనింగ్ చేపట్టాలి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం హన్మకొండ పరిధి లో శానిటేషన్ తనిఖీలతో పాటు పూర్తి చేసిన వివిధ అభివృద్ధి పనుల కు బిల్లుల చెల్లింపు కోసం ప్రత్యక్షం గా కొలతలు వేసి పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా 6 వ డివిజన్ లోని బొక్కల గడ్డలో రోడ్లు, డ్రైన్ పనులను, 4వ డివిజన్ లో జ్యోతిరావు పూలే నగర్ లో రోడ్లు, డ్రైన్ పనులను, 29 వ డివిజన్ లోని రామన్న పేట లో రోడ్డు నిర్మాణ పనులు, 30 వ డివిజన్ లోని జూ పార్క్ లో నిర్మాణం కొనసాగుతున్న స్ట్రాం వాటర్ డ్రైన్ పనులతో పాటు పద్మాక్షి రోడ్ లో ఆర్ 1 కు చెందిన రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. అభివృద్ధి పనులను పరిశీలించే క్రమం లో చెత్త కుప్పలు ఉండడాన్ని గమనించిన కలెక్టర్ ఏ సమయంలో చెత్త కుప్పలను తీస్తు న్నారని అడిగి తెలుసుకొని ఎప్పటికపుడు తొలగించాలన్నారు, స్వచ్ఛ ఆటో లు ప్రతి



గృహం నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం డ్రైన్ ల క్లీనింగ్ జరగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ లు రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


# ఏళ్ల నాటి సొంతింటి కల నెరవేరింది!!

**మా కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు!!**

**బిఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**నీలగిరి వార్త వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు గురువారం వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన జయమ్మ చంద్రశేఖర్ గౌడ్ మరియు బాలమ్మ రామస్వామి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిగృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు అనంతరం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన, మేకల వెంకటయ్య తిరుపతమ్మ ఈడిమాకుల కృష్ణయ్య నారమ్మ కురుమూర్తి లక్ష్మీ ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఆయా కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని ఆయన సహకారంతోనే ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకున్నామని వారు పేర్కొన్నారు



**ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు**

కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండల అధ్యక్షులు రవి కిరణ్, న్యాయవాది తిరుపతయ్య, పిసిసి సభ్యులు శంకర ప్రసాద్, గ్రామ నాయకులు పాపిరెడ్డి, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ సత్య రెడ్డి, చిన్న మందులు సర్పంచ్ స్వరూప వెంకటస్వామి, దొడగుంటపల్లి సర్పంచ్ పెంటయ్య, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సుదర్శన్, చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నాగేశ్వరావు సిఫార్స్ మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కాపా ఆదినారాయణ

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త**

గురువారం రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో మన ఖమ్మం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫార్సు మేరకు. కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయడం జరిగింది. మన గ్రామం పంచాయతీ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి చెక్కులను 5 గురు లబ్ధిదారులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాప ఆదినారాయణ , కిలారు రమణ , పంకు అప్పారావు , గ్రామ సెక్రెటరీ భూక్య కృష్ణ , బోలగాని రామలింగం , శ్రీను ,బానోతు చిన్న , మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొని, ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ను సన్మానించిన షాద్ నగర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల లో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్ ను సన్మానించిన్న షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ బాబర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ కరుణాకర్, బాలశివరెడ్డి, భరత్ లాహోటి, టి నవీన్, సందీప్ కుమార్,సురేష్ కుమార్, షాద్నగర్ మార్కెట్ కమిటీ ప్రత్యేక ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,షాద్ నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు అధికారిణి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ లక్ష్మి గణపతి కాశి విశ్వనాథ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి , జయబేరీ కాలనీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి కాశి విశ్వనాథ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హన్మంతన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మహిళ అధ్యక్షురాలు చల్ల మాధవి & గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సంతోష్, కొలన్ జీవన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను అందజేసిన కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కాలనీ, సూరారం గ్రామం, షాపూర్ నగర్, నెహ్రూ నగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట,ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతి తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని తెలియజేశారు అదేవిధంగా మధ్యతరగతి పేద విద్యార్థులకు అండగా ఉండి వారి చదువుకు అన్ని విధాల బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియజేశారు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి గారు, సంతోష్ ముదిరాజ్ గారు, సురేందర్ రెడ్డి గారు, గజ గారు, పృథ్వీ గారు,మహేష్ గారు, సందీప్, జగన్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## ఓరుగల్లు నుంచి ఢిల్లీ కి రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి

### - అభినందనలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర నుంచి ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది పార్టీ అధిష్టానం ముందుగా ఒక స్థానానికి అభిషేక్ మను సింఘ్వీ పేరును ప్రకటించగా రెండోవ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు చిరకాల మిత్రుడు వేం నరేందర్ రెడ్డి పేరును ఖరారు చేయడంతో ఉత్కంఠ తెరపడింది. చేవెళ్ల, మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గల ఇంచార్జ్ గా శాసనసభ ఎన్నికలలో వేం నరేందర్ రెడ్డి పాత్ర కీలకంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నేతగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన ఆత్మబంధువు గా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అధికారం దిశగా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్ రెడ్డి మార్క్ రాజకీయం కనిపించింది. అనేక రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ వేం నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రతిపాదించి నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేకంగా వేం నరేందర్ రెడ్డి నివాసంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతాయని అన్నారు. భారతదేశ రాజ్య పాలన బాధ్యతలు కాంగ్రెస్ పార్టీకి అప్పగించడానికి ప్రజలు సమయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అగ్రరాజ్య అమెరికా అధ్యక్షుడికి నరేంద్ర సరెండర్ అయ్యాడని అది దేశ సమగ్రతకు విఘాతం అని అన్నారు. తెలంగాణ గడ్డ నుంచి ఢిల్లీ పార్లమెంట్ లోకి వేం నరేందర్ రెడ్డి



ప్రాతినిధ్యం వహించడంతో దేశంలో రేర్ మార్క్ రాజకీయానికి తొలి అడుగు పడింది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి మరో సారి అధికారంలోకి వస్తారని, దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిష్టిస్తారని తన ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కాంప్రమైజ్డ్ పీఎం ని దేశం చూసింది ఇకపై పోరాడే సత్తా ఉన్న వీరుడిని దేశం ప్రధానిగా చూడబోతుందని జోస్యం చెప్పారు.

## "రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన"

### - బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి


**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**


పటాన్ చెరువు నియోజకవర్గంలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "విజయవాడ, అమరావతి, కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ"లో ఓనర్ రామచందర్ దగ్గర డ్రైవర్ లుగా ప్రశాంత్, తహిర్, అన్సారీ, డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకుండా ముగ్గురినీ లారీ ఓనర్ రామ్ చందర్, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ డ్రైవర్ లకి ఒక్కొక్కరికి 16000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా గత సంవత్సరం డిసెంబర్ నెల, వేత్తనం ముగ్గురికి కలిపి మొత్తం 48000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, ముగ్గురు రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, "రెడీమిక్స్ ఓనర్ రామచంద్రరావు, దగ్గరికి వెళ్లి డ్రైవర్ లకు ముగ్గురికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం డిసెంబర్ ఒక్క నెల వేతనం ఒక్కొక్కరికి 16000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా ముగ్గురికి కలిపి మొత్తం




48,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ లు ప్రశాంత్, తాహిర్, అన్సరీ, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## ముబారకపూర్ నుండి సంగారెడ్డి కి బస్సు ప్రారంభం





- డిపో మేనేజర్ ను సన్మానించిన.

గ్రామ సర్పంచ్ జేయయ్య

- కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్.

పార్వతమ్మ రాములు

- బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు

ఏ దయాకర్ రెడ్డి


**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

నవాబుపేట మండల పరిధిలోని ముబారక్పూర్ గ్రామం నుండి శంకర్పల్లి పటాన్చెరు కూకట్పల్లి సంగారెడ్డి వెళ్లాలంటే ఎంతో ఇబ్బందుల గురవుతున్న ప్రజలకు బస్సు ప్రారంభించడంతో ఎంతో సంతోషంగా ఉండడం ఆనందంగా ఉందని గ్రామ సర్పంచ్ జేయయ్యా పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ మన గ్రామానికి బస్సు వచ్చి స్టాప్ దగ్గర ఐదు నుండి పది నిమిషాలు ఆగుతుందని ప్రతి ఒక్కరు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులను గ్రామస్తులు ఎవరైనా తొందరగా వెళ్ళు తొందరగా వెళ్ళు అని ఇబ్బంది పెట్టకూడదు దయచేసి గ్రామస్తులు అందరూ డ్రైవర్ను కండక్టర్ను గౌరవించాలని అన్నారు. అదేవిధంగా ఎక్కడపడితే అక్కడ బస్సు ను ఆపకూడదు స్టాప్ లోకి వచ్చి ఆగినంక గ్రామస్తులందరూ ఇక్కడికి వచ్చి బస్సులో కూర్చోవాలని పేర్కొన్నారు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులైన ఆర్టీసీ వాళ్లపై కోపగించుకోవడం కానీ బెదిరించడం కానీ లాంటివి చేయొద్దని సర్పంచ్ పేర్కొన్నారు. మనము బస్సును మన అందరి దానిలా చూసుకోవాలన్నారు. మన గ్రామానికి బస్సు ప్రారంభించడంలో మన గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి అన్నారు బస్సు సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విద్యార్థులు ఉద్యోగస్తులు బిజినెస్ చేసుకునే వాళ్ళందరికీ బస్సు సౌకర్యం కల్పించడానికి డిపో మేనేజర్ ఎంతో కృషి చేశారని ఆర్టీసీ వ్యవస్థకు రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో. ప్రభాకర్ రెడ్డి నందిగామ నర్సింలు జే బుచ్చయ్య గ్రామ వార్డు మెంబర్లు ఏ భీమ్ రెడ్డి, ఏ శ్రీకాంత్ సరళత, ప్రకాష్ జె ,సామ శ్యామలమ్మ, ఎం రమేష్ ,సామ మల్లమ్మ. వీరితోపాటు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ వారి సతీమణి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ శంకర్ పల్లి మండల పరిధిలో చందిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఈరోజు ఘనంగా ప్రారంభించిన లిచేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ జ్యోతి భీమ్ భరత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..ఈ కార్యక్రమంలో శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, బద్దం కృష్ణ రెడ్డి గారు , సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్ మాజీ ఎంపిటిసి అజాజ్ , కౌన్సిలర్ సమీ, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి , శశికిరణ్ , తౌఫీక్ , శివ , అంతప్పగూడ పెంటయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు సంజయ్ , సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య శిబిరం

## శిబిరం లో పాల్గొన్న సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్యులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు కంటి సమస్య లు, దంత సమస్యలు, మోకాళ్ల నొప్పులు, స్త్రీ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు , జనరల్ ఆరోగ్య సమస్యల చికిత్స కోసం సూర్యాపేట జనరల్ ఆసుపత్రి కి చెందిన వైద్యులు డాక్టర్ మీలా సందీప్, డాక్టర్ రాజేష్, డాక్టర్ మంత్రు నాయక్, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ రేఖ, డాక్టర్ హితేష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ వల్దాసు లక్ష్మి శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి వైద్య చికిత్స పొందాలని అన్నారు. రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జి .వాసవి మాట్లాడుతూ డిఎంహెచ్ వొ ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఈ శిబరంలో సూర్యాపేట జనరల్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి పరీక్షలు, గైనకాలజికి సంబంధించిన





వైద్యులు చిన్నపిల్లల వైద్యులు విచ్చేశారని, కావున ఆసుపత్రి పరిధిలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఈ శిబిరంలో పేషంట్లను పరీక్షించి అవసరమైన రోగ నిర్ధారణ పరిక్షలతో పాటు వారికి మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన పేషంట్లకు బీపీ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# భైరవపాడు శ్రీ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ గా కేస నరేష్ ఎన్నిక

- శుభాకాంక్షలు తెలియజేసిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్
- నాన్నగారి ఆశీస్సులు పొందిన నరేష్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల నియోజకవర్గంలోని భైరవపాడు శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ అధ్యక్షులు గా రెండవసారి దేవరకొండ పట్టణానికి చెందిన కేస నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నాన్నగారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి గత పర్యాయం ఎంతో అభివృద్ధి చేసి కమిటీ సభ్యుల మన్ననలు పొందడంతో పాటు భక్తుల ఆధార అభిమానాలను చూరగొన్నారన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ నాన్నగారి దివ్య ఆశీస్సులు పొంది చైర్మన్గా ఎన్నికై మరింత అభివృద్ధి సాధించాలని నాన్నగారి ఆదేశాల మేరకు ఆయన ఆలోచనల మేరకు నడుచుకొని మరింత వృద్ధి సాధించాలని కోరుకున్నట్లు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు సైతం తెలిపారు.



# వికసిత్ భారత్ మన అందరి లక్ష్యం

- విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి
- భారత్ ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మారాలి: మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ జాతీయ సేవ పథకం కోఆర్డినేటర్ వెంకట నారాయణ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని 163 ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అలవారుతాయని అన్నారు. యువతతోనే భారతదేశం అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచ నైపుణ్యాల దేశంగా మారనుందని ప్రపంచానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదగాలని ఆకాంక్షించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ హుస్సేన్ ప్రోత్సాహంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదాద్రి , నాగార్జున, ఎస్వీ డిగ్రీ కళాశాలలను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. 102 మంది విద్యార్థులు పాల్గొనగా ఐదుగురు




విద్యార్థులను వికసిత్ భారత్ కార్యక్రమానికి ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులు, కళాశాల వైస్ చైర్మన్ కే . రాజేందర్ రెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి ఎస్ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి ,దూరదర్శన్ జిల్లా స్టాపర్ జె అశోక్ ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ఎస్ఆర్ కోఆర్డినేటర్లు మధుసూదన్, సృజన, ఎఇసి కోఆర్డినేటర్ కవిత, రజిత, నలిని ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర బైకు దొంగలు అరెస్టు

- ఆరు బైకులు స్వాధీనం.
- నిందితులపై పలు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు.
- హుజూర్ నగర్ సీఐ చరమందరాజు

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...**

బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను హుజూర్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు.నిందితుల నుంచి ఆరు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు. గురువారం పట్టణంలోని సీఐ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఇద్దరు వ్యక్తులు హెచ్ఎఫ్ డీలక్స్ బైక్పై అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూడగానే పారిపోయేందుకు ప్రయత్నించగా యస్ఐ మోహన్ బాబు తన సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా,దొంగతనాల అసలు విషయం వెలుగులోకి వచ్చిందన్నారు.పోలీసుల విచారణలో నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుంటూరు జిల్లా మేడికొండూరు గ్రామానికి చెందిన షేక్ మాబు, షేక్ రిహాజ్గా గుర్తించామని సీఐ తెలిపారు.ఉమ్మడి నల్గొండ , గుంటూరు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వారు అంగీకరించారు.దొంగిలించిన ఆరు బైకులను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఐ మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి,శంభయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నా శ్వాస నిశ్వాసాలు అమ్మ ఇచ్చినవే

## - అమ్మ నేర్పిన పా(ఠం)ట - (నా వెనక ఆమె)....అమ్మ పాటే

**దేవరకొండ నీలగిరి**

అమ్మ కడుపులో 9 నెలలు ఉండి.. అమ్మ జన్మతోపాటు జన్మంతం అమ్మ నాకు నేర్పిన పాఠం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చి కవయిత్రిగా రచయిత్రిగా పరిశోధనాత్మక డాక్టరేట్ను చేసింది. అమ్మకు నేనేమిచ్చి రుణం తీర్చుకోలేను అమ్మ రక్తం పంచుకొని పుట్టిన పాట పాల రూపంలో నా గానం అయ్యింది. నిజంగా ఈ సృష్టిలో ఇలాంటి అద్భుతం తనకే జరిగిందని తనంత అదృష్టవంతురాలు మరొకరు ఉండరని గర్వంగా గర్విస్తూ అమ్మకు అంకితం ఇస్తున్న అంటున్న బండారు డాక్టర్ సుజాత శేఖర్ నేను డాక్టర్ బండారు సుజాత శేఖర్.మా అమ్మ అనసూయమ్మ. నాన్న పెద్ద మల్లయ్య పుణ్య దంపతులు.వారి 8 మంది సంతానంలో నేను చివరి సంతానం. కవయిత్రిగా తెలంగాణ బతుకమ్మ పాటలు పై తొలి పరిశోధకురాలుగా, కృత్యాధార బోధన,ఆటపాటల విద్య.. మన రాష్ట్రంలో తొలితరం పాఠ్యపుస్తక రచయిత్రిగా ప్రత్యేక గుర్తింపు పొందాను.ఇదంతా నాకు నా తల్లి పాట.మా నాన్న జీవితంపై ఇచ్చిన భరోసా. అమ్మ నిజంగా మహాదేవి,అష్టలక్ష్మి సమన్విత సహనశీలి ఆమె. ఆ రోజుల్లోనే ఎన్నో పాటలు పాడేది. ప్రతి పాటకు ప్రాధాన్యత ఉండేది. ఇంట్లో అందరం పూజా వేళలో అమ్మానాన్నతో కలిసి గొంతు కలిపే వాళ్ళం. కానీ అమ్మ పాటే నాకు ప్రాణం అయింది నేను సొంతంగా రాయడంతో పాటు సొంత బాణీలో పాడడం కవయిత్రిగా 20 ఏళ్ల ప్రాయంలోనే పుస్తకం ఆవిష్కరించబడడం.. దానికి మూలం అమ్మ.ఆమె కన్నుల్లో ఆనందం. ఆమె బతుకమ్మ పాటతో చిన్ననాడు గొంతు కలిపాను. ఆ పాటే బతుకమ్మపై పరిశోధనకు నాకు మూలమయ్యింది. నన్ను చూసి అమ్మ భలే గా మురిసేది. ఆమె కోసమే ఇంకా ఇంకా రాయాలి పాడాలి అనిపించేది.నా భర్త పిల్లలతో పాటు ప్రతి సన్మాన కార్యక్రమంలో ప్రత్యేక సన్నివేశాల్లో అమ్మ నా పక్కన ఉంటూ నా పాటగా పల్లవించింది. నాకు జన్మనిచ్చిన అమ్మ ఆమె కడుపులోనే మళ్లీ మళ్లీ పుట్టాలని అమ్మానాన్న ప్రేమ కుతిధీర పొందాలని నిత్యం దేవుని కోరుకుంటాను.నా వెనక ఉంది నా అమ్మ పాట.ఇక్కడో మాట సూర్యచంద్రులు రీతిలో అమ్మానాన్న అందరికీ తెలివిని జీవితాన్ని పంచుతారు. కానీ స్వీకరించిన వాళ్లకు సాధన చేసిన వాళ్లకు చేసినంత. ప్రతి ఒక్కరూ వాళ్లు బతికున్నప్పుడే ప్రేమ



చేయాలి. చచ్చిపోయాక సానుభూతి కాదంటూ ఎందరో కన్నబిడ్డలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది ఈ వనిత.

# మంచినీటి సరఫరాకు చర్యలు

- పట్టణంలో అవసరమైన చోట పైపు లైను ఏర్పాటు చేయాలి
- మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

హుజూర్ నగర్ పట్టణంలో మంచినీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట పైపులైన్ వేయాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కోరారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంచినీటి సరఫరాపై కౌన్సిలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో యాక్షన్ ప్లాన్ నిర్వహించారు.హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 28 వార్డులపై సమీక్షా సమావేశం నిర్వహించారు మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్.ప్రజలకు వేసవిలో తాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మిషన్ భగీరథ నీరును ఇంటింటికి సరఫరా చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఏఈ వినోద్ కుమార్,కౌన్సిలర్లు మంజుల,పద్మ,కోల ఉదయభాను, దగ్గుపాటి కవిత బాబురావు,వల్లపుదాసు కృష్ణ,ధనమ్మ,నాగలక్ష్మి,నాగమణి,ఊహా, చంటి,సైదులు, శ్రీనివాసు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల జిల్లా పరిషత్ పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

- 7, 8, 9 మరియు 10 తరగతి చదువుతున్న విద్యార్థిని , విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 05**

మునగాల:ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా బోధించాలని జిల్లాకలెక్టర్ సూచించారు. గురువారం మునగాల మండలపరిధిలోని ఆకుపాముల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకొని, ముఖ గుర్తింపు విధానంలో హాజరునమోదు ప్రక్రియ నుస్వయంగా పరిశీలించారు. ఆరు,ఏడు, ఎనిమిది,తొమ్మిది మరియు పదో తరగతు లగదులను సందర్శించి విద్యార్థులతో నేరుగామాట్లాడి బోధనవిధానంపై అభిప్రాయాలు అడిగారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో, అన్నితరగతులను పరిశీలించిన కలెక్టర్,ఏడు, ఎనిమిది, తొమిది తరగతి, పదవ తరగతి విద్యార్థులతో అన్ని సబ్జెక్టులలో ,మాట్లాడి ంచివారి పఠన నైపుణ్యాలను పరీక్షించారు. పాఠ శాల ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, పరిశీలించారు. కుర్చీలు, బెంచెస్ కొరకు ప్రతిపాదనలు సమర్పిం చాలని, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ,విద్యార్థులు అన్ని సబ్జెక్టు లలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాల సరైన ఉచ్చారణ,అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగ్గా



అనువదించి బోధించాలని తెలిపారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో పట్టపగలే దొంగతనం

- 10 తులాల బంగారం నగదు అపహరణ
- గతంలోనే ఓ పర్యాయం రెక్కీ నిర్వహించి ఇంటిలోకి జోరబడి
- బ్యాంక్ కు వెళ్లి వచ్చే వరకే దొంగతనం
- భయాందోళనలో గాంధీనగర్ ప్రజలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో పట్టపగలే పట్టణ నడిబొడ్డున గల గాంధీ నగర్ లో దొంగతనం జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.దేవరకొండ పట్టణం గాంధీనగర్‌లో దొంగలు హల్‌చల్ చేశారు. కంబాల పెల్లి గ్రామానికి చెందిన శ్రీరామదాసు వెంకటాచారి నూతన గృహంలో శతవేలి శ్రీనివాసరావు, లీలారాణి దంపతులు అద్దెకు ఉండే ఇంట్లోకి చొరబడిన దుండగులు బీరువాలో ఉన్న నల్లపూసల గొలుసు, ముప్పావు తులం లాకెట్ ,రెండు గాజులు, బిస్కెట్ గోల్డ్, సుమారు 10 తులాల బంగారం ( గోల్డ్) రూ. 25,000 నగదును ఎత్తుకెళ్లారు. కుటుంబ యజమాని భార్య చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తుంది. కేవలం రెండు గంటల వ్యవధిలోని చాకచక్యంగా దొంగలు చొరబడి బంగారం నగదును దోచుకెళ్ళారు. నూతనగృహం కావడంతో ఇంటిలో గత 15 రోజులుగా పనులు జరుగుతూ ఉన్నాయి వెనక నుండి వచ్చిన దుండగులు తలుపు తాళం బేడం పగలగొట్టి ఈ దొంగతనం చేసినట్లుగా ప్రాథమిక ఆధారాలను బట్టి తెలుస్తుంది . పై తమ సొమ్ము పోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



# మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర పెన్షనర్ల సంఘం అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 05**

మునగాల: కోదాడ పెన్షనర్ల సంఘ భవనంలో ఈనెల 7 న శనివారం నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులతో కలిసి బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో నిపుణులైన వైద్య బృందం చే న్యూరో, గుండె, ఆర్థో వైద్యుల బృందం రానున్నారని తెలిపారు. ఈసీజీ, 2డి ఎకో, ఎముకల సాంద్రత వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు,పెన్షనర్లు,సామాన్య ప్రజలు సైతం అన్ని వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోదాడ సంఘ కార్యాలయంలో ముందుగా పేరు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లాఅధ్యక్షులు బొల్లు రాంబాబు, సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ కార్యదర్శి రఘువర ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు జానయ్య, విద్యాసాగర్, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.



# 15వ వార్డులో దోమల మందు పిచికారీ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 05**

మునగాల:కోదాడ రంజాన్ పండుగను పురస్కరించుకుని కోదాడ మున్సిపాలిటీలోని 15వ వార్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ షేక్ షఫీతో కలిసి గురువారం వార్డులో పర్యటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులోని గల్లీ గల్లీలో ఫాగింగ్ (దోమల మందు పిచికారీ) చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో రంజాన్ పండుగ సమీపిస్తున్న తరుణంలో మసీదుల పరిసరాల్లో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖాజా, మసీదు మౌజాన్ నాజిం పాషా,వార్డు ఆఫీసర్ శివ, జవాన్ బాబురావు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# బిషప్ దుర్గం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు

- తెలంగాణా క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బిషప్ దుర్గం ప్రభాకర్ నివాసంలో బేతెస్థ ఫౌండేషన్ మ్యానేజింగ్ ట్రస్టీ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ తన భర్త పుట్టినరోజు సందర్భంగా కార్ బహుమతి గా ఇచ్చి కేక్ కట్ చేసి స్విట్స్ పంచారు. అనంతరం పలువురు పాస్టర్స్ కేక్ కట్ చేసి, శాలువా, పూల బొకే తో ప్రత్యేక ప్రార్థనలు చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్వాయి అజయ్ మాట్లాడుతూ బిషప్ దుర్గం ప్రభాకర్ సామాజిక సేవా రంగంలో వర్గ, వర్ణ , కుల, మత, బేధం లేకుండా అందరిని కలుపుకొని పోయే గొప్ప మనసున్న వ్యక్తి అని అన్నారు. బిషప్ ప్రభాకర్ నిగర్వి నిడారంబరుడు, మృదుస్వభావి, మంచి మనసున్న మహారాజు ,సేవలో గుణవంతుడు దానంలో ధనవంతుడు ప్రతినిత్యం ప్రజా సేవలో నడుస్తున్న ప్రజా సేవకుడని చెప్పారు. నిత్యం పలు రకాల స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సేవ చేస్తున్న సేవా తత్పరులు, నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ప్రజల మనిషిగా ప్రజాసేవకై తన జీవితాన్ని అర్పితం చేస్తూ అంచెలంచెలుగా అభివృద్ధి






చెందుతూ నేడు బేతెస్థ మినిస్ట్రీస్ లో పలు ప్రార్థన సంఘాలు స్థాపించి, తోటి పాస్టర్స్ పేద ప్రజలను ఆత్మీయంగా బలపరుస్తున్నడని తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు సామాజిక సేవలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డు పొందుకున్నారని, ఇంకా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలు లో బిషప్ సమర్పణ కుమార్, పాస్టర్ ఏసురత్నం, చింత సుధాకర్, చింత మనిషే, రెవ. పంది మార్క్, కొమ్ము హోసన్నా, యడవెల్లి యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతోఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన గ్రామసర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య

- సిపిఎం పార్టీగ్రామశాఖ,
- గ్రామపంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహణలి
- 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా
- 20 మందికి కంటి ఆపరేషన్ చేయాలని నిర్ణయించిన డాక్టర్ల బృందం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 05**

మునగాల:మండలపరిధిలోనీ నర్సింహులగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ మరియు గ్రామపాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ ఇందిరా నరసయ్య, కృషితో లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం.జరిగింది ఈ కార్యక్రమములో గ్రామ,ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమములో ముఖ్య అతిథిగా కుంచం ఇందిరా నరసయ్యమాట్లాడుతూ,ఈక్యాంపు ద్వార,250 మందికి కంటిపరీక్షలు నిర్వహించి 20మందికి కంటి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు నిర్ణయించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సేవాకార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్,ఉపసర్పంచ్, సీతారాములు వార్డుసభ్యులు, సిపిఎంపార్టీ గ్రామశాఖకార్యదర్శి,కొండారెడ్డి, సిపిఎంపార్టీజిల్లాకమిటి సభ్యురాలుజూలకంటి విజయలక్ష్మి,కోట గోపి,నర్సయ్య, వెంకటరెడ్డి,గ్రామపెద్దలు,మహిళలు,వృద్ధులు, యువకులు మరియుగ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# కళ్ళు పోతున్నాయి

- నరకంగా మారిన రాత్రి ప్రయాణం
- ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు
- సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి 05.**

కొత్తగూడెంలో రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈ డి లైట్స్ వల్ల కళ్ళు కనిపించకుండ పోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి.ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు. ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక.కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న లేదు లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.









# బిఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బిఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి జరిగిందని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం 48 వ వార్డు అలంకార్ థియేటర్ సమీపంలో 48 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ షేక్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ముస్లిం మైనార్టీలకు కేసీఆర్ కొండంత అండగా ఉన్నారని అన్నారు. సూర్యాపేట అభివృద్ధి చెందిందంటే బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే అని అన్నారు. ముస్లిం లకు రంజాన్ కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టి నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, పుట్ట కిషోర్, జీడి బిక్షం,సవరాల సత్యనారాయణ, కౌన్సిలర్ లు గాలిసాయి కిరణ్, ఈద ప్రవీణ్, బత్తుల రమేష్, పార్టి నాయకులు మీల వంశీ, యూసుఫ్, షరీఫ్, ముజఫర్, సత్య, బషీర్, తదితరులు పాల్గొన్నారు.



# మంజ్యా నాయక్ కళ్యాణ కానుక

- ఆడబిడ్డ కళ్యాణానికి 11,116 కానుక ..
- ఎన్నికల వాగ్దానం.
- వాగ్దానాన్ని నిలబెట్టుకున్న16 వ, వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆడబిడ్డల వివాహానికి అండగా ఉండడం కోసం మునిసిపల్ కౌన్సిలర్ ఎన్నికల సమయంలో ఒక వాగ్దానాన్ని చేశారు. అదే ఆడబిడ్డ వివాహమైతే కుల మతాలకు అతీతంగా తాను11,116 మంజ్యా నాయక్ కళ్యాణ కానుకను అందిస్తానని ప్రకటించి నెలరోజుల లోనే తన వార్డులో జరిగిన ఆడబిడ్డ వివాహానికి కి తన తండ్రి పేరుతో మంజ్యా నాయక్ కళ్యాణ కానుకను అందించి తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు పట్టణంలోని 16 వ, వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్లనాయక్ తన వార్డులోని నక్క భారతమ్మ భాస్కర్ గార్ల కుమార్తె దివ్య వివాహం గురువారం జరిగింది. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో ఆయన హాజరై 11,116 రూపాయలు అందించి తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు బంధువులు వార్డు ప్రజలు కౌన్సిలర్ ను అభినందనలు తెలియజేశారు.ఈ వివాహ వేడుకల్లో చిటిపోలు శ్రీధర్, చిలువేరు వీరేష్, నీల రవి , చిట్టిపోలు జ్ఞానయ్య , వనం శ్రీను, సోమ నరేందర్, చెరిపెల్లి యల్లయ్య జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు ఆట, పాటలు నేర్పించి తల్లిదండ్రుల మన్ననలు పొందాలి

- ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విద్యతోపాటు ఆట,పాటలు నేర్పించి తల్లిదండ్రుల మన్ననలు పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం హాల్ లో ఏర్పాటు చేసిన వైష్ణవి స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఇష్టపడే చదువునే ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలలో రాణించి మంచి మార్కులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ యాజమాన్యం యాద కిరణ్ స్వప్న, మున్సిపల్ కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నామ అరుణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, పోలగాని బాలు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, మద్దెబోయిన శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, వివిధ స్కూల్ ల కరస్పాండెంట్ లు వెంకటేశ్వర్లు, హరి, శ్రీనివాస్, సతీష్,వనీల్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# విలేకరులతో మాట్లాడుతున్న ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు

- ఈ నెల 8 న 39వ నెల నెలా ఉచిత వైద్య శిబిరం..
- 100 రూపాయలకే బీపీ షుగర్ మందులు..
- వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన (ఆదివారం) స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే 39 వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ సమస్యలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి, (ఈఎన్టి) చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు రోజులు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్, గ్యాస్ట్రిక్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా



మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సమస్యల పై నిరంతరం పోరాడతాం. సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడతామని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు మండలం లోని భైరవునిపల్లి లో సీపీఐ నాయకురాలు కనకబండి సీతమ్మ సంస్కరణ సభ ను నిర్వహించారు. ఈ సభ లో ఆయన మాట్లాడారు...కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి.. కార్పోరేట్ కప్పులకు ఊడిగం చేస్తుందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను రద్దు చేసే కుట్రలో భాగంగా అనేక మార్పులు తీసుకొచ్చాదని ఆరోపించారు. ఈ ప్రాంతంలో సీమీణ బలోపేతం లో సీతమ్మ చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించింది. సూచించారు. సంస్మరణ సందర్భంగా సీతమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జితేంద్రరెడ్డి, కర్నాటి భానుప్రసాద్, టీయుడబ్ల్యుజె జిల్లా 'ఉపాధ్యాక్షుడు పోలంపల్లి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మల్లెబోయిన ఉపేందర్, బాబిన కృష్ణంరాజు, సర్పంచ్ గుండపనేని లక్ష్మణావు ఉప సర్పంచ్ అలేటి ఉమా మహేష్, పాతీయ శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షుడు పొగర్తి సుధాకర్, సీపీఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...



# వందేమాతరం విజేతలుగా కౌటిల్య విద్యార్థులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వందేమాతరం 15వ సెలబ్రేషన్స్ ను పురస్కరించుకొని భారత వికాస్ పరిషత్ వారు నిర్వహించిన వ్యాసరచన ,చిత్రలేఖనం, వకృత్వము వంటి పోటీలలో కరీమాబాద్ ప్రాంతానికి చెందిన న్యూ కౌటిల్యాస్ సెయింట్ కామన్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని ఎం పూర్వజ మౌల్య 9వ,పి యశ్వంత్ 9వ,ఏ హాసిని 10వ ప్రథమ ,ఎం సాయి రూపిని 8 న,ఎం ప్రకీర్తి 10వ,కే సహస్ర సాయి 9వ ద్వితీయ,కే ప్రవర్ష 10 వ,పి లాస్య 8 వ,కే మనస్విని 8వ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ వందేమాతరం భారత వికాస్ పరిషత్ వారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇటీవల పోటీలను నిర్వహించారని విజేతలకు బుధవారం రోజున కాకతీయ యూనివర్సిటీ విసి ఆచార్య కే ప్రతాపరెడ్డి, బీవీపీ తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు నాగశేకర గుప్త చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగిందని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూపోటీ ఏదైనా యోగా, టాలెంట్ టెస్టులు,వ్యాసరచన,జ్ఞాపక శక్తి ,భగవద్గీత శ్లోకాలు, ఆటలు పాటల పోటీలు ఏవైనా తమ పాఠశాల విద్యార్థులు అలవోకగా విజయం సాధిస్తారని విద్యార్థులను కొనియాడారు.ఈ



కార్యక్రమంలో కాజీపేట హనుమకొండ వరంగల్ ప్రాంత విద్యార్థులు పోటీలలో పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాలలో బహుమతులను గెలుచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసాన్ని సందర్భంగా

- వరంగల్ పట్టణంలోని ఇస్లామియా బి.ఎడ్ కళాశాలలో ఘనంగా ఖురాన్ పారాయణం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సమతే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వరంగల్ పట్టణంలోని ఇస్లామియా బి.ఎడ్ కళాశాలలో ఖురాన్ పారాయణం (సమాతే ఖురాన్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాఫీజ్ ఏ ఖురాన్ పండితుడు మొహమ్మద్ హిఫ్జుర్ రెహమాన్ ప్రధాన ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా హాజరయ్యారు.కార్యక్రమం ఖురాన్ ఆయతుల తిలావత్‌తో ప్రారంభమై, సమాతే ఖురాన్ పూర్తి కావడంతో ప్రత్యేక దువా నిర్వహించారు. రాష్ట్రం, దేశం, సమాజం మరియు విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్‌లో మొహమ్మద్ హిఫ్జుర్ రెహమాన్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందిస్తాయని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ అక్రమ్ ఖురాన్ మహత్యాన్ని వివరించి విద్యార్థులు జీవితంలో నీతి, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దువాతో పాటు ఉపవాస విరమణ ఏర్పాట్లు చేశారు.




# సామాజిక ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు

- సామజిక కార్యకర్త కల్పనా దేవి.
- నర్సంపేట మైనారిటీ గురుకులంలో ఇఫ్తార్ విందు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సామాజిక ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందులు నిలుస్తాయని ప్రముఖ సామజిక కార్యకర్త, అధ్యాకురాలు కల్పనా దేవి చౌహాన్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల కళాశాలలో గురువారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకురాలు కల్పనాదేవి చౌహన్ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులతో పాటు సిబ్బందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కల్పనాదేవి చౌహన్ మాట్లాడుతూ..ఇస్లాం మతంలో పవిత్రమైన ఉపవాసాన్ని విరమించే సమయాన్ని ఇఫ్తార్ అని అంటారని తెలిపారు . ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసి చేసే విందును ఇఫ్తార్ విందుగా పిలుస్తారన్నారు . ఈ విందు



కేవలం ఆహారం తీసుకునే సమయం మాత్రమే కాదని ఆధ్యాత్మికత, సౌహార్దం, పంచుకునే భావనలకు ప్రతీకగా నిలుస్తుం ధన్నారు .రంజాన్ నెలలో ముస్లింలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉంటారన్నారు. సూర్యాస్త మయం అయ్యాక అల్లాహ్‌కు ప్రార్థనలు చేసి ఉపవాసాన్ని విరమించడం ఇఫ్తార్ ద్వారా జరుగుతుందన్నారు ఈ సమ యంలో కృతజ్ఞత భావం, నియమశీలత, ఆత్మపరిశీలన వంటి విలువలు మరింత బలపడతాయన్నారు.కుటుంబ సభ్యులే కాకుండా పొరుగువారు, స్నేహితులు,



ఇతర మతాలకు చెందినవారిని కూడా ఆహ్వానించి ఇఫ్తార్ విందులు నిర్వహిస్తా రన్నారు . దీంతో పరస్పర గౌరవం, సోదరభావం పెరుగుతుంది. అనేక ప్రాంతాల్లో మసీదులు, సామాజిక సంస్థలు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి సమాజంలో ఐక్యతను ప్రోత్సహిస్తా యన్నారు .దాతృత్వం పంచుకునే సంస్కృతి ఇఫ్తార్ సమయంలో పేదలకు ఆహారం అందించడం, అవసరమైన వారికి సహాయం చేయడం ఒక ముఖ్యమైన ఆచారమని, దీనివల్ల దాతృత్వ భావన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీపాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వీ. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని, విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంతి ఆచార్యురాలు వి. శోభ మాట్లాడుతూ మహిళా విద్య ప్రాధాన్యతను వివరించారు. ఆధునిక సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, విద్యావంతులైన మహిళలు కుటుంబం అభివృద్ధికి తోడ్పడటమే కాక సమాజానికి మార్గదర్శకులవుతారని తెలిపారు.సన్‌రైస్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు. ఆరోగ్య అవగాహన, సరైన జీవనశైలి ద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉండటం కుటుంబ సుఖశాంతికి ఆధారం అవుతుందని వివరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో నాయకత్వ పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, విమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక వర్గం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలి

- నగర మేయర్ గుండు సుధారాణి.
- జిల్లాకలెక్టర్ తో కలిసి విభాగాల అధికారులతో సమీక్షించిన మేయర్.
- ఆయా విభాగాలు వాస్తవ సమాచారం అందజేయాలన్న మేయర్, కమిషనర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పనపై జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా బడ్జెట్ రూపకల్పనకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, అకౌంట్స్ అధికారులతో పాటు ఆయా విభాగాల అధికారులు వివిధ విభాగాల్లోని అంశాలలో బల్దియా ఖర్చుపెడుతున్న, కేటాయించనున్న ఆర్థిక అంశాలను మేయర్, కలెక్టర్/ కమిషనర్ కు వివరించారు. బడ్జెట్ కు సంబంధించి ఆయా విభాగాలకు చెందిన అధికారులు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కలెక్టర్/ కమిషనర్ కు సూచించాలని తద్వారా బడ్జెట్ సమగ్రంగా, ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని ఈ



సందర్భంగా మేయర్ అన్నారు.ఈ సమావేశం లో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్ధన్, అకౌంట్స్ అధికారి శివ లింగం, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ప్రతిభ, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, జే ఏ ఓ సరిత, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈఈలు, డీఈ లు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వైభవంగా ఓంకారేశ్వర ఆలయ వార్షికోత్సవం

కామారెడ్డి పట్టణంలోని జయశంకర్ కాలనీలో గౌరీ సమేత ఓంకారేశ్వర ఆలయ నాల్గో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా సాగుతున్నాయి.గురువారం ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం గణపతి పూజ, గోమాత పూజ నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం ఆవరణలో లోక కల్యాణార్థం హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ వార్షికోత్సవ ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త, ఎల్లారెడ్డి బీజేపీ నాయకుడు పైడి ఎల్లారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పైడి ఎల్లారెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కపిల ప్రభాకర్, కంది శివరాములు, వీరన్న పటేల్, పట్నం శెట్టి శ్రీనివాస్, మాధవి శెట్టి ఆంజనేయులు, గంజి సంగమేశ్వర్, శేవెళ్ల రాజు పటేల్, బండాయప్ప స్వామి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గర్గుల్ లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ కె. ఉదయ్ కుమార్, సిహెచ్. కృష్ణ తేజ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ఏఎంవిఐ కృష్ణ తేజ మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రాజన్న జిల్లా కలెక్టర్ ను కలిసిన తెలంగాణ వైద్య ప్రజా,ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అజీజ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వైద్య & ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం (హెచ్ 1) అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న, డాక్టర్స్ నుండి సెకండ్ ఆరోగ్య కార్యకర్తలకు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసీ ఆఫీసర్స్, ఆశా కార్యకర్తలు మరియు వివిధ క్యాడర్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని, నెలవారి అద్దె, స్కూల్ ఫీజులు, నిత్యావసర సరుకులు కొనుక్కోవడం ఇబ్బందిగా ఉందని, నెల నెల జీతాలు వచ్చే విధంగా చూడాలని, విన్నపించడం జరిగింది. కలెక్టర్ పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినందున తెలంగాణ వైద్య,ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




తెలంగాణ వైద్య & ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం
TELANGANA MEDICAL & PUBLIC HEALTH EMPLOYEE UNION
Govt. Regd. H-1, Affiliated Union INTUC.
DISTRICT RAJANNA SIRCILLA.

# లక్సెట్టిపేట మున్సిపాలిటీ లో అక్రమ వెంచర్ ల పై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన

## మాజీ కౌన్సలర్ లావుడ్య సురేష్ నాయక్

**లక్సెటీపేట్ మార్చ్ -05 నీలగిరి వార్త**

ఎలాంటి అనుమతులు లేకుండా లక్సెటిపేట మున్సిపాలిటీ పరిధిలో 14 వ వార్డ్ లో అక్రమ వెంచర్ లు వేలేస్తున్నరాని లక్సెటీపేట్ మాజీ కౌన్సిలర్ లావుడ్యా సురేష్ నాయక్ గురువారం మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు చేశారు అనంతరం సురేష్ మీడియాతో మాట్లాడుతూ ఈ సమస్య పై అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని డి టి సి పి లేఔట్ ద్వారా ఉండాల్సిన అనుమతులు తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తున్న మున్సిపల్ అధికారులు డి టీ సీ పి ఏ లే ఔట్ అనుమతులు లేకుండా వేలేస్తున్న వెంచర్ లు పేరు కే టౌన్ ప్లానింగ్ అధికారి వారం లో రెండు రోజుల విధి నిర్వహణ,14 వ వార్డ్ గాంధీ చౌక్ ప్రాంతం లో పరంజ్యోతి హాస్పిటల్ ముందర 271,272 సర్వే నో లో మున్సిపాలిటీ రూల్స్ కు విరుధంగా ఉన్న కూడా అనుమతులు ఇవ్వేడం పై అధికారుల తీరు ఏవిధంగా ఉందో చూడండి డ్రైనేజ్. స్ట్రీట్ లైటింగ్ అనుమతులు లేకుండా అనుమతులు ఇస్తున్నారు అసలు మున్సిపల్ అధికారరుల ఏం చేస్తున్నట్టు అని తెలిసి అధికారి కను సైగలతో ఈ తతంగం నడుస్తుందా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అధికారులు పై చర్యలు తీసుకోవాలని కొత్తగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం అయినా ఈ తాతంగానికి చెక్కు పెడుతుందా ప్రజలను అక్రమ వసూళ్లు చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు లేని యెడల ఉద్యమం చెప్పడతామని హేచ్చరించారు






# వేములవాడ లాడ్జిలు మరియు వసతి గృహాల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పరిధిలోని లాడ్జిలు మరియు వసతి గృహాల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో భద్రతా పరమైన అంశాలు మరియు చట్టపరమైన బాధ్యతల గురించి వారికి వివరించి తగు సూచనలు చేయడం జరిగింది.

**సమావేశంలో క్రింది సూచనలు ఇవ్వబడినవి:**

ప్రతి లాడ్జిలో అతిథుల పూర్తి వివరాలు నమోదు చేసే విధంగా రిజిస్టర్/రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి.అతిథుల ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను పరిశీలించి, ప్రతులు భద్రపరచాలి.మైనర్లకు (18 సంవత్సరాల లోపు వారికి) తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకులు లేకుండా గదులు ఇవ్వకూడదు లాడ్జ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రికార్డింగ్స్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రపరచాలి లాడ్జ్ గదుల్లో మరియు ప్రాంగణంలో మద్యపానం పూర్తిగా నిషేధించాలి నిబంధనలు నిషేధాలు మరియు పోలీసు సూచనలకు సంబంధించిన బోర్డులు స్పష్టంగా ప్రదర్శించాలి నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడమైనది.



# వేములవాడలో ఘనంగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం

- కౌన్సిలర్లు, ప్రముఖులు, పత్రిక విలేకరులకు సన్మాన కార్యక్రమం
- రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి ఆత్మీయ సత్కారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు మరియు పత్రిక విలేకరులను ట్రస్ట్ సభ్యులు శాలువాలు కప్పి స్మారక చిహ్నాలతో ఘనంగా సత్కరించారు.సమాజ సేవే లక్ష్యంగా ట్రస్ట్ పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. గత ఏడాది కాలంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టామని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి,వేములవాడ కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, తోట రాజు తో పాటు ట్రస్టు నిర్వాహకులు పిల్లి బాబూరావు, ఎద్దండి రాజు, దూలం భూమేష్ గౌడ్, బోడిగే రాజు, వేముల సతీష్, నందగిరి సత్యం, వాసల హరిప్రసాద్ , గొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పత్రిక విలేకరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా మీడియా ఇన్చార్జిగా మంద వెంకటేశ్వర్లు నియామకం

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త**



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మీడియా ఇన్చార్జిగా మంద వెంకటేశ్వర్లు ను నియమిస్తూ నియామక పత్రం అందజేసిన రాష్ట్ర చైర్మన్ డావచీమ శ్రీనివాస్ ఖమ్మంలో జరిగిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర చైర్మన్ డావచీమ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకున్నారని. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ పాలకుర్తి కృష్ణ ను మరియు వీరితోపాటు మరికొందరిని నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా మీడియా ఇన్చార్జిగా నియామక పత్రం పొందిన మంద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.



# రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

-కేవీకే మల్యాల శాస్త్రవేత్త డా.క్రాంతి కుమార్

**బయ్యారం నీలగిరి వార్త మార్చి 5**

రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే మల్యాలకు చెందిన శాస్త్రవేత్త డా. క్రాంతి కుమార్ అన్నారు. గురువారం బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలోని రైతు వేదికలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పై అవగాహన కార్యక్రమం బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,డా. క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సహజ వ్యవసాయం,సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతులు ఎక్కువగా అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి కొత్తపేట క్లస్టర్ రైతులకు వివరించారు.రైతులు అడిగిన వరి పంటలో కాండం పురుగు సమస్యతో పాటు ఇతర వ్యవసాయ సమస్యలపై ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి తగిన సూచనలు అందించారు. అనంతరం బయ్యారం మండల వ్యవసాయ అధికారి,రైతులతో కలిసి డా.క్రాంతి కుమార్ ని కోటగడ్డ గ్రామంలోని వరి పంట పొలాలకు తీసుకెళ్లి అక్కడ పంట పరిస్థితిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జి.నాగరాజు,ఏఈఓ, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల 'మ్యూల్ అకౌంట్ల'పై పోలీసుల ఉక్కుపాదం

**కరీంనగర్, నీలగిరి వార్త**

: తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లి'ఆపరేషన్ క్రాక్‌డౌన్'లిలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కమీషన్లకు ఆశపడి తమ బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించిన మ్యూల్ అకౌంట్ దారులను కమిషనరేట్ వ్యాప్తంగా గుర్తించారు.

**ముఖ్య విషయాలు:**

మ్యూల్ అకౌంట్ల గుర్తింపు: కరీంనగర్ లోని నాలుగు ప్రధాన బ్యాంకుల్లో మొత్తం 34 మ్యూల్ ఖాతాలను పోలీసులు గుర్తించారు. ఇప్పటికే 162 వరకు చీజ్రా పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందినట్లు, ఈ ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు దాదాపు 1000కి పైగా అక్రమ లావాదేవీలు జరిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇప్పటివరకు ఈ వ్యవహారంలో 20 కేసులు నమోదు చేయగా, నిందితులపై కొత్త చట్టం సెక్షన్ 112 దీమీా ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

**నేరం జరిగే తీరు - సి.పి. హెచ్చరిక:**

ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు ఏజెంట్లు ఆశజూపే స్వల్ప కమీషన్లకు లోంగి, తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతా వివరాలు, వాటికి లింక్ అయిన ఫోన్ నంబర్లను అపరిచితులకు అందజేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు బాధితుల నుండి దోచుకున్న సొమ్మును ఇతరుల ఖాతాల్లోకి (మ్యూల్ అకౌంట్లు) మళ్లించి, ఆపై తమ అవసరాలకు వాడుకుంటున్నారని వివరించారు. "తెలియని వ్యక్తులకు మీ బ్యాంకు ఖాతాలను అద్దెకు ఇవ్వడం లేదా వివరాలు చెప్పడం నేరం. అలా చేసిన వారిని సైబర్ నేరగాళ్లకు సహకరించిన నేరస్థులుగానే పరిగణిస్తామని సీపీ తెలిపారు.

**ప్రజలకు సూచనలు:**

అపరిచితులకు మీ బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, లేదా ఓటిపి (ర్యూ) వివరాలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఇవ్వకండి.నెలవారీ కమీషన్లు ఇస్తామంటూ మీ ఖాతాను వినియోగించుకుంటామని వచ్చే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి.మీ ఖాతాలో






అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.బ్యాంకు అధికారుల సమన్వయంతో మ్యూల్ ఖాతాదారుల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, విచారణ వేగవంతం చేసి మిగిలిన నేరస్థులను కూడా త్వరలోనే పట్టుకుంటామని గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు జరిపిన సమీక్షా సమావేశంలో సీపీ స్పష్టం చేశారు.

# నేడు ఆదివాసీ పురోహిత్ పర్ధన్ సమాజ్ సంఘం సమావేశం విజయవంతం చేద్దాం

**మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పెంద్రం తిరుపతి**

**దండేపల్లి మార్చ్-05 నీలగిరి వార్త**



ప్రాజెక్ట్ అధికారి ఐటీడిఏ ఉట్నూర్ తేదీ 06 -03 - 2026 శుక్రవారం రోజున ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో మధ్యాహ్నం 2 గంటలకు ఆదివాసీ పురోహిత్ పర్ధాన్ సమాజ్ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , కార్యవర్గ సభ్యులు మరియు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించుటకు ప్రాజెక్ట్ అధికారి సమయం ఇవ్వడం జరిగింది ఇట్టి సమాచారాన్ని P O ITDA కార్యాలయం వారు ఆదివాసీ పురోహిత్ పర్ధన్ సమాజ్ సంఘానికి చేరవేయడం జరిగింది. కావున సంఘ రాష్ట్ర బాధ్యులు మరియు జిల్లా బాధ్యులు స్పందించి తేదీ 06 -03 -2026 నాటి సమావేశానికి హాజరై సమావేశన్ని విజయవంతం చేయాలనీ డా, మెస్రం మనోహర్ రాష్ట్ర అధ్యక్షులు మడావి శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరగా మంచిర్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో మన కులం వారు సమయానికి చేరుకొని విజయవంతం చేద్దామని మంచిర్యాల జిల్లా పురోహిత్ పర్ధన్ సంఘం అధ్యక్షులు పెంద్రం తిరుపతి పిలుపునిచ్చారు


# అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణిచివేస్తాం - జిల్లా ఎస్పీ - సునిత రెడ్డి, ఐపీఎస్

- ప్రకృతి సంపదల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- వీపనగండ్ల తూముకుంట వాగు వద్ద 9 ట్రాక్టర్లు సీజ్ నిందితులపై కేసులు నమోదు
- జిల్లాలో 3 రోజుల్లో 30 ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు
- అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**నీలగిరి వార్త వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేదు ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేసి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అణిచివేస్తామని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.లి వనపర్తి జిల్లా వీపనగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. తూముకుంట వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో, జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, సుగంధ రత్నం, వీపనగండ్ల ఎస్సై, రాణి, పోలీసులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 9 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., తెలిపారు. గత మూడు రోజుల వ్యవధిలోనే జిల్లాలో 30 కేసులు నమోదు ఒక వీపనగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక 15 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూడ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ తవ్వకం లేదా రవాణాకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తిస్తే ట్రాక్టర్లు, వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాలో పాల్గొనే వారు వాహనాలు సీజ్ కావడం, కేసులు నమోదు కావడం వంటి తీవ్ర పరిణామాలు తప్పవని గుర్తుంచుకోవాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, ఎవరు చట్టాన్ని అతిక్రమించినా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.ప్రకృతి సంపదలను





అక్రమంగా దోచుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యతకు తీవ్ర భంగం కలుగుతుందని, భవిష్యత్ తరాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశముందని అందువల్ల ప్రజలు చట్టాలను గౌరవిస్తూ ఇసుక అక్రమ తవ్వకం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకం లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, చట్ట అమలులో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రజల సహకారంతోనే అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టగలమని ఆమె పేర్కొన్నారు.

# సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ!

- ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు!!

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్, మార్చి-05 నీలగిరి వార్త**

ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రి ఓపి సేవలను పరిశీలించి డెంటల్ ఓపి కు వస్తున్న కేసులు , అందిస్తున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ హెల్త్ చెక్ అప్ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చూడాలని, అవసరమైన వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ లతో మాట్లాడి ఎన్.సి.డి విభాగం, పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో మందుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్.ఎం.ఓ, సిబ్బంది,





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**సుల్తానాబాద్, మార్చి-05 నీలగిరి వార్త**

సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మీటింగ్ హల్ యందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పట్టణాలలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న తొంభై తొమ్మిది రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల ఆరవ నుండి పన్నెండవ వరకు పట్టణంలోని వార్డుల వారిగా పరిసరాల పరిశుభ్రత,పెండింగ్ ఫైల్స్ పూర్తి చేయడం, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నీటి ఏద్దడి సమస్యలు పరిష్కరించుట, అమృత్ పైపు లైన్లు త్వరితగతిన పూర్తి చేయుట, చెరువులలో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థలను తొలగించుట,పబ్లిక్ టాయిలెట్లను,శుభ్రపరుచుటఇంటి పన్నుల వసూలు, కాలం చెల్లిన వాహనాలను ఇతర వస్తువులను తొలగించుటకు, మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమంలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధా కృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..






# బాధితుడి ఇంటి వద్దకే పోలీసులు స్పాట్ లోనే ఎఫ్ఐఆర్ నమోదు ఎస్సై తిరుపతి

**బయ్యారం, నీలగిరి వార్త**

ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా, వెంటనే స్పందించి సహాయం అందుతుందని బయ్యారం పోలీసులు నిరూపించారు.వివరాల్లోనికి వెళితే ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పిర్యాదు ఇవ్వలేని స్థితిలో మండల కేంద్రంలో రాయల సతీష్ తీవ్ర గాయాలతో నడవలేని పరిస్థితిలో ఉండడంతో బాధితుడు ఒక్క ఫోన్ కాల్ తో జరిగిన సంఘటనపై దర్యాప్తు చేసి నిందితులపై బిఎన్ ఎస్ చట్టం కింద ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి,ఎఫ్ఐఆర్ కాపీ ని బాధితుడికీ అందించారు.శాంతి భద్రతలను కాపాడేందుకు నిత్యం పనిచేస్తామని భరోసా కల్పించారు. బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.



# ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**బయ్యారం నీలగిరి వార్త ,మార్చి 5.**

బయ్యారం మండలంలోని ఇర్సులాపురంలోని ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం,ప్రాథమిక పాఠశాలలను గురువారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల,అంగన్వాడి కేంద్రంలలో స్టాక్, రిజిస్టర్,పిల్లలు,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్,స్టోర్ గది,డైనింగ్ హాల్, కిచెన్ షెడ్,స్టడీ రూమ్,పరిసరాలను పరిశీలించారు.పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని,పక్కాగా డైట్ మెనూ పాటించాలన్నారు.తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు.వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం నాయక్, స్థానిక తహసిల్దార్ నాగరాజు,ఎంపీడీవో దీపిక ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి ఆత్మహత్య

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి


కొవ్వూరు గోష్పదక్షేత్రం సమీపంలోని రజకుల రేవులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కొవ్వూరు పట్టణ సీఐ పి. విశ్వం తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా కృతివెన్ను మండలం సీతన్నపల్లి గ్రామానికి చెందిన పోకలి వెంకటేశ్వరరావు తన మోటారు సైకిల్ పై కొవ్వూరు వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. మృతివద్ద లభించిన వివరాలతో అతని బంధువులకు సమాచారం అందించామన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, సంఘటన పై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని కొవ్వూరు ఏరియా ఆసుపత్రికి తరలించామని అన్నారు



# పుష్కర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కొవ్వూరు నియోజక వర్గం లోని గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాల్లో మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాట్లు అవసరమైన నిధులను కేటాయించాలని కోరుతూ కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా తీరప్రాంతంలో తాగునీటి సరఫరా ప్రాజెక్టును ఆర్ డబ్లూ ఎస్ శాఖ ద్వారా 14 వందల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ గ్రాంట్ కింద మంజూరు చేయబడిందని, ఈ వాటర్ గ్రిడ్ దశ-× ప్రాజెక్టులో కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 3 మండలాల్లో 49 నివాస ప్రాంతాలను చేర్చాలని విజ్ఞప్తి చేసారు. కొవ్వూరు పట్టణం, కొవ్వూరు పరిసర ప్రాంతాలకు భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో వస్తారని, పవిత్ర గోదావరి నది ఒడ్డున ఉన్న ప్రధాన తీర్థయాత్ర కేంద్రాల్లో పుష్కరాలు సజావుగా నిర్వహించడానికి, ప్రజా పరిశుభ్రతను కాపాడుకోవడానికి తగిన మౌలిక సదుపాయాలు చాలా అవసరమని, ఘాట్లు ప్రక్కనే ఉన్న గ్రామాల్లో ప్రభావవంతమైన నీరు, వ్యర్థ జల నిర్వహణ కోసం సీసీ డ్రైన్ల నిర్మాణం, యాత్రికులకు, స్థానికులకు సురక్షితమైన తగినంత తాగునీటి సరఫరా ఏర్పాట్లు., గుర్తించబడిన ఘాట్లు, యాత్రికుల సమావేశ ప్రదేశాలలో తగినంత టాయిలెట్ కాంప్లెక్స్‌లు, స్నానపు సౌకర్యాలు, పారిశుధ్య యూనిట్ల నిర్మాణం,



పుష్కరాల సమయంలో పెరిగిన డిమాండ్ ను తీర్చడానికి నియోజకవర్గంలో ఉన్న సింగిల్ విలేజ్ స్కీమ్ ల విస్తరణ బలోపేతం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

# యూ.ఎస్.ఎఫ్ సర్వే సక్రమంగా పూర్తి చేయండి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి ప్రభుత్వం అప్పగించిన సర్వేను వి.ఆర్.ఓ లంతా సక్రమంగా పూర్తి చేయాలని మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య విఆర్వోలను ఆదేశించారు. ఈ మేరకు సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యు.ఎస్.ఎఫ్ సర్వే పై అనుమానాలు నివృత్తి చేస్తూనే, నిత్యం చేసే రెవెన్యూ విధులు పట్ల నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. ఈ సమావేశం లో ఆర్ ఐ రామకృష్ణ, పలు గ్రామాల వి.ఆర్.ఓ లు పాల్గొన్నారు.




# పెనకనమెట్ట లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామంలో రు. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ మేకల శీను కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రజలకు స్థానికంగా మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం కొరకు ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమ్మం లో ఉపసర్పంచ్ కొడమంచలి వెంకట్రావు, జనసేన నాయుకులు అచ్యుత రాయుడు, మైగాపుల బాలు, తేలుగుదేశం నాయుకులు తోటబుజ్జి, తోటసూరిబాబు, టిడిపికొవ్వూరు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు దిర్సిపోము సోమలక్ష్మి, మండల తెలుగు యువత నాయుకులు కొడమంచలి రమేష్, కాంట్రాక్టర్ దావాల సత్యనారాయణ గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పి.ఏ.సి సభ్యులు గొల్లపల్లి సూర్యారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం,మార్చి 5 నీలగిరి వార్త ప్రతినిధి

పి.ఏ.సి సభ్యులు గొల్లపల్లి సూర్యారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిపీఏసీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ని జిల్లా పార్టీ క్యాంప్ ఆఫీస్ రావులపాలెం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రోడ్ పై పడ్డ ఇసుకతో ఇబ్బందులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం లోని ఇసుక రీచ్ ల నుండి రవాణా చేస్తున్న లారీల నుండి, ఇతర వాహనాల నుండి రోడ్ పై జారీ పడ్డ ఇసుక ప్రమాద భరితంగా ఉంటోందని వస్తున్న పిర్యాదులకు పరిష్కారంగా తహసిల్దార్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీని లో భాగంగా ఇసుక రీచ్ ల వారితో సమావేశం ఏర్పాటు చేసి రోడ్ పై పడ్డ ఇసుక తొలగించేందుకు విఆర్వో లకు సూచనలు చేశారు. ఈ మేరకు తాళ్లపూడి, ప్రక్కిలంక పలు చోట్ల రహదారుల్లో ఉన్న ఇసుకను వి.ఆర్.ఓ లు పర్యవేక్షణలో తొలగించారు. కాగా మండలంలో గల ఇసుక ర్యాంప్ లనుండి, వచ్చు లారీలు రోడ్డు పై గల ఇసుకను ర్యాంప్ నిర్వాహకులతో శుభ్రం చేయించాలని, గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.



# బడుగువానిలంక అయ్యప్ప స్వాములు మాలాధారణ

ఆలమూరు , మార్చి 5 నీలగిరి వార్త ప్రతినిధి

అయ్యప్ప స్వామి విషు దీక్ష ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన 25 మంది స్వాములు చేపట్టారు. బుధవారం ఉత్తరా నక్షత్రం సందర్భంగా ఆలమూరు అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రధాన పూజారులు వేణుశర్మ, శింగుబాబుశర్మ చేతుల మీదుగా దూలం రవితేజ స్వామి,అడబాల అయ్యప్పస్వామి ఆధ్వర్యంలో 25 మంది మాలధారణ చేసారు. 41 రోజుల అయ్యప్ప దీక్ష అనంతరం ఏప్రిల్ 15 న మలయాళ ఉగాది సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయం తెరుస్తారు. ఆ సమయంలో స్వామి వారికి ఇరుముడులు సమర్పించి దర్శనం చేసుకుంటారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ ఒకటిని అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా బడుగువానిలంక గోదావరి చెంతన ఆరాట్టు ఉత్సవం కడియం తాడాల వీర వెంకట్రావు గురు స్వామి ఆద్వర్యంలో పడాల వెంకటేశ్వర రావు గురు స్వామి పర్యవేక్షణలో భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ఈ దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు తెలిపారు.



# స్వర్ణాంధ్ర కాలేజీ కి ఇంటర్నేషనల్ అవార్డు

నర్సాపూర్ మార్చి 5 నీలగిరి వార్త ప్రతినిధి

స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల కు 2025 ఐ ఈ ఈ ఈసిస్టమ్స్ కౌన్సిల్ బెస్ట్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వరించింది. కళాశాలలో గల స్టూడెంట్ బ్రాంచ్ నందు నిర్వహించిన వివిధ వర్క్ షాప్ లు, సెమినార్ లు, వెబినార్ లు, క్విజ్ పోటీలు వంటి వివిధ అంశాల మీద గత మూడు సంవత్సరాలు గా జరిగిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఈ అవార్డు ఇవ్వడం జరిగినదని చాప్టర్ ఎడ్వయిజర్ డా. వలవల మధు ఈ సందర్బంగా తెలియచేసారు. ఈ అవార్డు ను ఏప్రిల్ 8 , 2026 న జరిగే 2026 ఐ ఈ ఈ ఈ ఇంటర్నేషనల్ సిస్టమ్స్ కాన్ఫరెన్స్, కెనడా నందు జరిగే అవార్డు కార్యక్రమంలో ఇవ్వడం జరుగుతుంది అని ప్రిన్సిపల్ డా. ఎస్. సురేష్ కుమార్ తెలియచేసారు. తమ కళాశాలలో విద్యార్థుల వృత్తి పరమైన అంశాల మీద ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు పలు చాప్టర్ ల ద్వారా వివిధ అవకాశాలను విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని వైస్ ప్రిన్సిపల్ డా. ఎ . గోపీచంద్ తెలియచేసారు. ఈ సందర్బంగా ఈఈఈ డిపార్ట్ మెంట్ విభాగదీపతి డా ఎ . సత్యనారాయణ మరియు అద్యపాకులను, కళాశాల ఛైర్మన్ కె. వి. సత్యనారాయణ , ట్రెజరర్ కె. వి. స్వామి , డైరెక్టర్ ఎ. శ్రీహరి , తమ అభినంధనలను తెలియచేసారు.



# మద్యం తాగి వాహనం నడిపిన 13 మందికి శిక్ష

## - ఎస్ ఐ సత్యనారాయణ

తాళ్లరేవు, మార్చి 5 నీలగిరి వార్త ప్రతినిధి


కాకినాడ జిల్లా కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన13మంది పై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు కోరింగ ఎస్ ఐ పి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కాకినాడ ఫస్ట్ స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి 10 మందికి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున రూ. 1 లక్ష జరిమానా, ముగ్గురికి 2 రోజులు చొప్పున జైలు శిక్ష విధించారని తెలిపారు. కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అతి వేగంగా ప్రయాణించే వాహన చోదకులను అదుపులోకి తీసుకుని భారీ స్థాయిలో జరిమానాలు విధించి.. రహదారి భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇక పై మద్యం సేవించి వాహనాలు నడిపితే కటకటాల పాలేనని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు.

# అగ్నిమాపక బిల్లుకు మండలి ఆమోదం

అమరావతి,మార్చి5 నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీ అసెంబ్లీలో ఆమోదం పొందిన రెండు బిల్లులకు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు-2026ని శాసన మండలి ఆమోదించింది. అగ్నిమాపక వ్యవస్థను ఆధునికీకరణ చేసి మరింత బలోపేతం చేయడం కోసం చట్ట సవరణ చేసింది. అగ్నిమాపక వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తూ చట్ట సవరణకు శాసన మండలి ఆమోదం తెలిపింది. అగ్నిప్రమాదాల విషయంలో నిర్లక్ష్యం వహించిన యజమానులపై కఠిన జరిమానా విధిస్తామని శాసన మండలి హెచ్చరించింది. ఈ బిల్లులో లోపాలను సవరిస్తూ చట్ట సవరణ చేసింది.

# ఫాంటసీ టచ్‌తో వృషకర్మ.. గ్లింప్స్ విడుదల




'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హారర్ అంశాలకు తోడు సామాజిక సందేశం కూడా ఉండేలా దర్శకుడు కథను తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి పాత్ర కూడా కథలో ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, మ్యూజిక్ అన్నీ కలిసి ఈ సినిమాను ఒక కొత్త అనుభూతిగా మార్చేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్లింప్స్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. చాలా మంది అభిమానులు ఈసారి నాగ చైతన్య ఖచ్చితంగా ఒక బిగ్ హిట్ అందుకుంటాడు అని కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల విభిన్న కథలతో ముందుకు వస్తున్న నాగ చైతన్య, 'వృషకర్మ'తో మరో కొత్త ప్రయోగం చేయబోతున్నాడని చెప్పొచ్చు. మొత్తానికి, భయానక వాతావరణం, థ్రిల్లింగ్ అంశాలు, ఫాంటసీ టచ్‌తో 'వృషకర్మ' ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌తోనే ఈ సినిమా మీద అంచనాలు భారీగా పెరిగాయి. ఇక పూర్తి కథ ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.




## ఉగాదికి ఉస్తాద్ ఊచకోత
## 19ననే వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్

'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.




# తమిళ అమ్మాయి కొరియా టూర్.. మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల

మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కినా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.

# ఎట్టకేలకు ఓటిటిలోకి . .భర్తమహాశయులకు విజ్ఞప్తి

మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. మరి ఓటిటిలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

